రాగం: ఖరహరప్రియ

తాళం: ఆది

ఒకపరి కొకపరి కొయ్యారమై

మొకమున గళలెల్ల మొలచినట్లుండే

1. జగదేకపతిమేన జల్లిన కర్పూరధూళి

జిగికొని నలువంక జిందగాను

మొగి జంద్రముఖి నురమున నిలిపెగాన

పొగరు వెన్నెల దిగబోసినట్లుండే

2. మెరయా శ్రీవేంకటేశు మేన  సింగారముగాను

తరచైన సొమ్ములు ధరియించగా

మెరుగుబోణి యలమేలుమంగయు దాను

మెరుపు మేఘము గూడి మెరసినట్లుండే